
# అనుభవం



కథ

హిందీమూలం : మహావీర్ రవాంల్టా

తెలుగు : కాలిపు వీరభద్రుడు

**ఆఫీసు బిల్డింగు రిపేర్ చేయింపించడానికి వచ్చిన కాంట్రాక్టరు డిపార్ట్‌మెంట్ హెడ్ సుబోధ్‌కుమార్‌తో ఆకర్షణీయమైన ప్రసంగం చేసేడు, "చూడండి సర్, బిల్డింగ్ పరిస్థితి సుమారుగా బాగానే వుంది. ఏవో చిన్న చిన్న రిపేర్లు అక్కడా అక్కడా అవసరం. ఆ పని మా వాళ్ళు చేసేస్తారు. వర్కు కంప్లీట్ అయినట్టుగా సర్టిఫికేట్ ఇవ్వండి సార్" కాంట్రాక్టర్ ముఖంలో గంభీరంగా కుటిలమైన నవ్వు కనిపించింది.**

"వీల్లేదు. బిల్డింగ్ రిపేర్ చేయింపించండి. అప్పుడే సర్టిఫికేట్ ఇవ్వగలను" సుబోధ్‌కుమార్ దృఢంగా అన్నాడు.

"నా మాటలు అర్థం చేసుకోలేదేమో మీరు. డైరక్టుగా చెప్పాలంటే రిపేర్ కోసమని లక్షన్నర బడ్జెట్ వచ్చింది. మహా అయితే ఇరవై, ఇరవై రెండువేలకంటె ఎక్కువ ఖర్చుకాదు. మిగిలిన దానిలో మీ వాటా మీకు వస్తుంది".

మీ అభిప్రాయాన్ని నేను సరిగ్గానే అర్థం చేసుకున్నాను. అయితే, మీరు కోరుతున్నట్టు మాత్రం నేను చేయలేను" సుబోధ్‌కుమార్ కట్టె విరుపు సమాధానం.

"సరే, మీ యిష్టం. మిమ్మల్ని నా మనిషిగా భావించి మీ హితం కోరి చెబుతున్నాను. అంతేగాని, పనులు జరగవని కాదు. అవి పైపైనే జరిగిపోతూ వుంటాయి" లోకంలో ఇతనొక్కడే తెలివితక్కువ దద్దమ్మా అన్నట్టుగా కాంట్రాక్టరతన్ని చూసేడు.

"మంచిది, వెళ్తాను" దీర్ఘంగా నిట్టూర్చి అతని ముందుకి చేయి చాపుతూ కుర్చీలోంచి కాంట్రాక్టర్ లేచేడు. అతను అయిష్టంగానే చేయి కలిపాడు. కాంట్రాక్టర్ వెళ్ళిపోయేడు.

కొద్ది రోజుల తర్వాత ఉన్నతాధికారి పిలవడంతో సుబోధ్‌కుమార్ అతని రూమ్‌కి వెళ్ళేడు.

"సుబోధ్‌బ్రదరూ, నీ దగ్గరున్న రిపేరు పనులు పూర్తయినా మీ కాంట్రాక్టర్‌కి దానికి సంబంధించిన సర్టిఫికేట్ ఇవ్వలేదేం? పాపమతన్ని యిబ్బంది పెడతావెందుకయ్యా? నిజానికి మెహతాలాంటి నిజాయితీపరుడ్ని, సిద్ధాంతాలమీద దృఢంగా నిలబడేవాడ్ని నా జీవితంలో చూడలేదు. అతను మీ దగ్గరికొస్తే అతని పని చేసి పెట్టండి" ఉన్నతాధికారి కాంట్రాక్టర్ని పొగుడుతూ నేను నీ పై ఆఫీసర్ని సుమా అనే వొత్తిడ్ని కూడా చూపించేడు.

"సర్, అది సరే కానండీ, వర్క్ అంతగా కాలేదండీ. అంచేతనే నేను..."

"మీరు ఒకేమాట మీద కూర్చుంటున్నారు. మంచి బిల్డింగ్. రిపేర్ అయ్యేపోయింది. కాంట్రాక్టర్ ఈ కొద్ది పైసలకే దాన్నో తాజమహల్‌గా చేసేస్తాడా? అతను కూడా భార్యాబిడ్డల్ని పోషించుకోవాలి. ఇంక, పైనున్నవాళ్ళవరకూ కమీషన్లు ఇచ్చుకొంటూపోవాలి. పైనున్నవాళ్ళు కాకపోయినా కనీసం మనమైనా అతని భార్యాబిడ్డల్ని గూర్చి..." ఉన్నతాధికారి ఈ మాటలంటూన్నప్పుడు కాంట్రాక్టరు రూమ్‌లోకి వచ్చేడు.

"నమస్తే అయ్యగారూ" కాంట్రాక్టరు ఆఫీసర్‌కి నమస్కారం చేసేడు. "మా అయ్యగారున్నారే సాక్షాత్తు గోమాతలాంటివారు. ఇలాంటి

ఉమేశ్‌ప్రకాశ్, సుబోధ్‌కుమార్‌లు ఏ పేచీలు లేనివాళ్ళు. చక్కగా తమ పని తాము చేసుకుపోయే మంచి ఆఫీసర్లు. నా కారణంగా వాళ్ళకి ఏదన్నా కష్టమొస్తే అది నాకు నచ్చదు. పనిదేముంది, అక్కడే వుంటుంది, సంబంధమూ అక్కడే వుంటుంది. ఎన్నాళ్ళనుంచో వున్న మన సంబంధం. లక్షా రెండు లక్షల కోసం పాడైపోవడం నాకిష్టముండదు. నా పేమంటంటారా, రాకపోతే అదే పోయిందిలెద్దురూ. ఉద్యోగం మీదగాని ఒక్కసారి మచ్చపడితే యింకేమన్నా ఉందా. అదేం బట్టకాదుగదా ఉతికేసి ఆరబెట్టడానికి...

మనిషి కలియుగంలో ఎక్కడుంటారు? ఇలాంటి వారివల్లనే దేశం నడుస్తున్నది. లేదంటే ప్రతిచోటునా... ఇదుగోండి. పైనుండి తమకు లెటర్ తీసుకువచ్చేను" అంటూ కాంట్రాక్టరు కవరొకటి ఆఫీసర్ ముందు ఉంచేడు.

ఆఫీసరు కవరు తెరిచి ఉత్తరం చదువుతూ ఉండగా అతని కనుబొమలు మీదికి లేచేయి. "ఇంతవరకూ వచ్చే అవసరమనగా ఏముంది మెహతాజీ. నేను చెబుతున్నాగా, రెండ్రోజుల్లో రిపోర్ట్ పంపించేస్తాం. ఇదుగోండి, మీరు కూడా చదవండి!" అంటూ ఆయన కాగితాన్ని సుబోధ్ కుమార్‌కి అందించేరు.



కాగితం చదవగానే సుబోధ్‌కుమార్‌గారి ముఖం పాలిపోయింది. ఆలస్యం జరిగినందుకు తనని దోషిగా భావిస్తూ రిపోర్ట్‌తో బాటు తక్షణం సంజాయిషీ పంపమని ఆ కాగితాన్ని పంపేరు.

"చూసేరుగదూ. నేను మీతో ముందుగానే చెప్పానుగదా. ఇప్పుడో మీరు చేసుకున్నదానికి ఫలితం అనుభవిస్తారు. అంతేకాదు, నేడోరేపో రిటైర్ కాబోతున్న నేను అవమానకరమైన దుస్థితిని పొందవలసి వచ్చింది. మెహతాజీ, మీరే ఏదో దారి..." ఎదురుగుండా కుర్చీలో ఉన్న మెహతాని బతిమాలుతూ ఆఫీసరన్నాడు.

"సరే, హెడ్డాఫీసు వాళ్ళు మీమీద కోపగించుకోకుండా ప్రయత్నిస్తాన్లెండి" అంటూ మెహతా జేబులోంచి మొబైల్ తీసి హెడ్డాఫీస్‌తో మాట్లాడసాగేడు. "వదిలేయండి సర్, మీ ఉమేశ్‌ప్రకాశ్, సుబోధ్‌కుమార్‌లు ఏ పేచీలు లేనివాళ్ళు. చక్కగా తమ పని తాము చేసుకుపోయే మంచి ఆఫీసర్లు. నా కారణంగా వాళ్ళకి ఏదన్నా కష్టమొస్తే అది నాకు నచ్చదు. పనిదేముంది, అక్కడే వుంటుంది, సంబంధమూ అక్కడే వుంటుంది. ఎన్నాళ్ళనుంచో వున్న మన సంబంధం. లక్షా రెండు లక్షల కోసం పాడైపోవడం నాకిష్టముండదు. నా పేమంటంటారా, రాకపోతే అదే పోయిందిలెద్దురూ. ఉద్యోగం మీదగాని ఒక్కసారి మచ్చపడితే యింకేమన్నా ఉందా. అదేం బట్టకాదుగదా ఉతికేసి ఆరబెట్టడానికి... ఇదుగోండి, మీరు కూడా పెద్దయ్యగారితో మాట్లాడండి" అంటూ మొబైల్ తన ముందున్న ఆఫీసర్‌కి అందించేడు. "అలాగే సర్... ఆc సర్... చిత్తం చిత్తం... యస్... యస్... ..." అలా అవే మాటలు పదేపదే అన్నాడు. మొబైల్లో మాటలు పూర్తయాక ఆఫీసర్ హాయిగా వూపిరి పీల్చుకున్నాడు.

"థేంక్స్ మెహతాజీ, మీ మేలుని దయని ఎలా మరచిపోగలం. మీరు కరెక్ట్‌గా సమయానికి వచ్చేరు కాబట్టి సరిపోయింది. అయినా మేం మీకు పరాయివాళ్ళం గనకనా? కుమార్‌గారు మీరు 'ఎలా' కోరితే అలా రిపోర్ట్ యిస్తారు. అతనిమీద నాకంటె కూడా అలాంటి నమ్మకమే వుంచండి. ఆఫీసర్ అతనిముందు రుద్ధ కంఠంతో అన్నాడు.

"ఏమిటయ్యగారూ, నన్ను మరీ సిగ్గు పడేటట్టు చేసేస్తున్నారు. ఇది ఉంచండి. ఏదో నా తరఫున ఓ చిన్న కానుక. కాదనకండి" కాంట్రాక్టరు వినయపూర్వకంగా రెండు నోట్లకట్టలు అతని ముందుంచేడు.

"మీరు నన్ను పరాయివాడిగా భావించి నా మనమధ్యనున్న సంబంధం మాత్రం విడదీయరానిది" అంటూ కాంట్రాక్టరు బోలెడంత భావావేశాన్ని వొలకబోసేడు. విని సుబోధ్‌కుమార్ మౌనం వహించేడు.

"తీసుకోండి" చిన్నకట్టని ఆఫీసర్‌గారు అతనికి అందించేరు, పెద్దకట్టని తన జేబులో వేసుకున్నారు. ఆ నోట్లకట్టని జేబులో వేసుకోవడం తప్ప అతనికిప్పుడు మరోమార్గం లేదు. "నేనంటూనే వున్నాను, మెహతాగారు నియమాల్ని తుచ తప్పకుండా పాటిస్తారని. నిజాయితీపరుడు, అనుభవజ్ఞుడైన కాంట్రాక్టరు. కాగితాలు కూడా తనవే పాడు చేసుకుంటాడు" అంటూ మెహతా ముందుగానే రాయించుకు తెచ్చిన కాగితాల మీద సంతకాలు చేయసాగాడతను. మధ్యమధ్య వేడివేడి టీని ఆస్వాదిస్తున్నాడు. టీ యొక్క వేడిమితో గది వెచ్చగా అయింది. •

